# వాహిని

తెలుగు అసోసియేషన్ సిడ్నీ

సంపుటి 23 సంచిక 102 జూన్ 2017


పూని ఏదైనా ఒక మేలు చేసి జనులకు చూపవోయి



**Vahini**

Newsletter of Telugu Association Inc., Sydney published in

*Telugu*,

The second largest language spoken in India

## విషయ సూచిక

తొలి పలుకు – ప్రియ జూలూరు ........................................................................ 2

సెక్రెటరీ రిపోర్ట్ – వాణి మోటమర్రి ........................................................................ 3

### కథలు

ఊహల పల్లకిలో – రాజ్యలక్ష్మి బి ........................................................................ 4

కర్ణాటక సంగీతం – శ్రీ త్యాగరాజ స్వామి వారి ఆరాధన – గిరిధర్ తిరుమలై ........................................ 6

రెక్కల గుర్రాలు – పుణ్యవతి పాటూరి ........................................................................ 9

క్యాలెండర్ ........................................................................ 16

### రాజ భాష

సంస్కృతం నేర్చుకుందాం – నాగజ్యోతి లొల్ల ........................................................................ 15

జూన్ నెల ప్రత్యేక దినములు

25 పూరి రథయాత్ర

**విజ్ఞప్తి**

మీ శీర్షికలు, వాణిజ్య ప్రకటనలు వాహిని పత్రికలో ప్రచురించడానికి, ప్రియ జూలూరుని vahini@sydneytelugu.org ద్వారా సంప్రదించగలరు. మీ ప్రచురణలు ప్రతి నెల 15వ తారీఖు లోపల పంపవలసినదిగా విజ్ఞప్తి. మీ రచనలతో పాటు ధ్రువీకరణ పత్రము, వాహినిలో ప్రచురించుటకు అంగీకార పత్రము జతపరచగలరు.

Disclaimer: It may be that this magazine uses some freely available content and material from web purely for informative purposes.

# వాహిని

తెలుగు అసోసియేషన్ ఇంక్. సిడ్నీ, మాస పత్రిక

PO Box 1382 Parramatta NSW 2124, Australia

email: vahini@sydneytelugu.org

| ఎడిటర్ | అసోసియేట్ ఎడిటర్ | వెబ్ అడ్మిన్ |
|---|---|---|
| ప్రియ జూలూరు | - | అపర్ణ సుసర్ల |


## తొలిపలుకు

మన వనితా మండలి బృందం ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా జూన్ 12వ తారీకున Australia's Biggest Morning Tea కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా వసూలయిన ద్రవ్యాన్ని NSW Cancer Council కు విరాళంగా అందజేస్తారు. ఈ రకంమైన కార్యక్రమాల ద్వారా మనకి తోచిన విధంగా సమాజానికి ఏదో ఉడతా భక్తి సాయం చేయడానికి అవకాశం దొరుకుతోంది.

ఒకప్పుడు కాన్సర్ అంటే అదో మహమ్మారి, అరుదైన పరిస్థితులలో సంక్రమిస్తుంది అనే అపోహ వుండేది. కాన్సర్ అంటే అమ్మో అని భయపడేవారు. కాని ప్రస్తుత రోజుల్లో జరుగుతున్న సర్వేల ప్రకారం ఇది అంత అరుదైన విషయం కాదు అని తెలుస్తోంది. దీనికి కారణం మన జీవన విధానంలో మార్పులా లేక పూర్వ కాలంలో కాన్సర్ పట్ల సరయిన అవగాహన లేక గుర్తించలేక పోవడమా? కాన్సర్ మీద జరుగుతున్న పరిశోధనలు మంచి ఆశా జనకంగా వున్నాయి. కాన్సర్ రావడానికి కారణాలు ఇదమిద్ధంగా తెలియక పోయినా, ప్రారంభ దశలో వున్న కాన్సర్ ని ప్రస్తుత వైద్య రంగంలో అందుబాటులో వున్న సదుపాయాల ద్వారా చాలా సందర్భాలలో పూర్తి చికిత్స చేయగలుగుతున్నారు. నా చిన్నతనంలో నాకు ఒక్క కాన్సర్ పేషెంట్ తో ముఖ పరిచయం లేదు. కాని గత ఐదు, ఆరేళ్ళగా చూస్తే ... నా కుటుంబంలో, నా స్నేహితులలో, నా సహోద్యోగులలో ఈ కాన్సర్ మహమ్మారి పలకరింపు విన్నవాళ్ళు వున్నారు.

కాన్సర్ మీద జరిగే పరిశోధనలు ముందుకి సాగాలంటే మనవంతు సాయం చాలా అవసరం. సాయం చేయడానికి ఎన్నో అవకాశాలు వున్నాయి. Australia's Biggest Morning Tea, Daffodil Day, Pink Ribbon, Relay For Life, Seven Bridges Walk వంటి కార్యక్రమాల ద్వారా మనం మన వంతు సహాయం చేయవచ్చు ఈ పరిశోధనలకి. ఈ విరాళాలు పరిశోధనల నిమిత్తమే కాక, కాన్సర్ గురించిన అవగాహన ప్రజలలో పెంపొందించడానికి, దీని వల్ల ఇబ్బంది పడుతున్న కుటుంబాలకు సహాయం అందించడానికి కూడా వినియోగపడతాయి.

వాహిని పాఠకులందరూ జూన్ 12వ తారీఖు వనితా మండలి ఏర్పాటు చేస్తున్న కార్యక్రమానికి వచ్చి వారికి తమ మద్దతునిస్తారని ఆశిస్తూ...

- మీ ప్రియ జూలూరు


### ఎక్జిక్యుటివ్ కమిటీ


ప్రెసిడెంట్: శ్రీనివాసరావు కూచి
0413 362 797


వైస్ ప్రెసిడెంట్: మధు బైరెడ్డి
0425 209 397


సెక్రెటరీ: వాణి మోటమర్రి
0418 184 111


ట్రేసరర్: శ్రీని పిల్లమఱ్ఱి
0452 025 666


కమిటీ మెంబర్: లక్ష్మి దంతుర్తి
0425 922 259


కమిటీ మెంబర్: రమేష్ మన్నె
0401 507 409


కమిటీ మెంబర్: సుబ్బారావు ఇమ్మాన్ని 0433 604 435


### సబ్ కమిటీలు



వాణి కన్వీనర్ : సారధి మోటమర్రి
0430 002 130


వాహిని ఎడిటర్: ప్రియ జూలూరు
0403 110 772


తెలుగు స్కూల్ కోఆర్డినేటర్
మల్లిక్ రాచకొండ - 0431 680 092


వనితా మండలి కోఆర్డినేటర్
శోభ వెన్నలకంటి - 8901 3636


వెబ్ అడ్మిన్ : అపర్ణ సుసర్ల
0400 031 546


సిడ్నీ తెలుగు సీనియర్స్ కోఆర్డినేటర్
- రవి సీతంరాజు

### UIA మెంబర్స్

మాధవ్ కటికనేని

రాజేష్ అర్వనాపల్లి

### ఫైనాన్సియల్ అడ్వైసరి కమిటీ


మూర్తి పోతుకూచి


శ్రీనాథ్ ఖండవల్లి


సుందరం రాచకొండ


పబ్లిక్ ఆఫీసర్
రవి సీతంరాజు

# SECRETARY REPORT

Dear respected STA members,

Welcome to the combined Secretary's report for the months of Jun '17.

Following Ugadi Event and Samavedam gari Pravachanalu, the EC took opportunity to meet sub-committees. During the meeting with FAC and Building Committee which took place on 12th May'17, our discussions revolved around deposits, possible actions for building fund and management of funds. On 21st May, EC met with Telugu Vani, Vanitha Mandali, Public Officer and Seniors Group Coordinators. Had fruitful discussions around their activities, action required and future events. As the plans materialize, you will be notified on those activities. For this report, I will focus on the Telugu Badi and Vanitha Mandali activities.

All 5 of our Telugu Schools are progressing well. We have become a member of NSWFCLS (NSW Federation of Community Language Schools) who work tirelessly to lobby the government for their continued support in functioning of the community languages schools.

Leaving the homeland, yet being able to preserve and promote our cultural heritage and language with full support from the Government is a blessing. While Telugu Badi is expanding and spreading to multiple locations, becoming a member of NSWFCLS means, our language is equally valued and supported by the organisation. On 20th May'17, few of our teachers representing STA Telugu Badi joined with 300+ others at the Federation's Annual Dinner to demonstrate the support & bring awareness of our school to rest of the community. Besides other language school Teachers, Hindi, Tamil and Sanskrit school teachers received "Quarter of a century Community Language Teachers Award" which shows their passion for mother tongue and dedication for community service. Our representation returned with a strong determination to return to next year's event with much larger attendance from Telugu Community, Teachers and Students.

Preparations for Australia's Biggest Morning Tea – a NSW Cancer Council Fund Raising Event are happening with full speed. Information and more details are available in this edition of Vahini, on our Website and STA FB pages. An email is sent to all our members. STA Executive Committee and Vanitha Mandali are looking forward to your attendance and participation on 12th June'17 so we can together make the event successful for a good cause. See you all at the venue on Monday, Queen's Birthday long weekend.

With Best Regards,

Vani Motamarri

Secretary - Telugu Association Inc. Sydney

E: Secretary@sydneytelugu.org

M: 0418 184 111

# ఊహల పల్లకిలో ...

రచన : **రాజ్యలక్ష్మి బి**



ఊహల పల్లకిలో విహరించిన పరువమా !

ఆశల అలజడి జ్వాలలో కరిగిన మరువమా!

మరిచిక ఛాయలో మేను మరిచిన మల్లికా !

కఠిన శిలలో మల్లెతీగ మనలేదమ్మా !

సన్న జాజి పరిమళం పిల్లతెమ్మెర నెత్తావి

సిరిమువ్వల రవళి పదమంజీర హంసధ్వని !

నీలినింగి చినుకుల జల్లు కడలి అలల ఊయల !

పల్లవించిన మనసు పులకిత వనమయూరి !

సలలిత సంధ్యాసుందరి తూరుపు అధరపు మధువు !

పున్నమి జాబిల్లి వెన్నెల జలతారు చల్లని కిరణం !

పచ్చని ప్రకృతి పుడమి తల్లి కదంబపు మాలే కదా నేస్తమా !!

✠ ✠ ✠

SoftLabs® Demands Delivered
IT CONSULTING SERVICES COMPANY
TRAINING SERVICES
- SOFTWARE TESTING
- PRE SALES ANALYSIS
- BUSINESS ANALYSIS
- AGILE TRAINING
CONSULTING SERVICES
- CONTRACT MANAGEMENT
- PAYROLL MANAGEMENT
- RESOURCE MANAGEMENT
- STAFFING
CONTACT : SREENI PILLAMARRI P: 0410 756 040 | E :BUSINESS@SOFTLABS.COM.AU | W: WWW.SOFTLABS.COM.AU
SYDNEY | MELBOURNE | CANBERRA | ADELAIDE | BRISBANE | PERTH | TASMANIA

# VANITHA MANDALI EVENT




## MONDAY 12TH JUNE, 2017

Vanitha Mandali (Women's wing, Sydney Telugu Association initiative) would like to invite you all with family and friends to Australia's Biggest Morning Tea – A NSW Cancer Council fund raising event.

There will be an auction and if you like to donate new unused items (excludes clothes, shoes, handbags), two items per family, each with a value of $20 or more, please bring to venue (price the item and leave it on the auction table). For further details please contact Smt Bharathi Parasu: M 0431 257 480, or Smt Vani Motamarri: M 0418 184 111.

### EVENT HIGHLIGHTS

**Programs**: Bollywood, Gharba and Bharata Natyam Dances, Fashion Parade and Light Music by Children, Women and Men

**Guest Speech**: By renowned doctor on Cancer Related topic

**Stalls**: Nail Art, Mehandi, Artificial Tattoos, Face Painting, Hair Beading, Jewellery, Tupperware, Jodhpur Design collection, Cup Cake Decoration, Children's Games, Delicious Home made Sweets, Indian Sweet Pan and Masala Chai

**Open and Silent Auctions: Most of the donated Items will go on Silent Auction with a Min $bid value decided by the organisers. Top 3-5 items will be Open Auctioned during the program. Items not Sold will be donated to Charity decided by the auction organisers**

**Other Events**: Bingo and Raffle Sales. All Entry tickets go into Door Gift Dra w. Attractive gifts for Winners.

**If you are unable to attend the above event, you can support the good cause by making online donations.** For any cash donations (Excluding Entry Fee), individual Tax Receipts can be requested from Cancer Council.

**Time:** 11.00 am – 4.00 pm.

**Where:** Victoria Ave Public School
64 Victoria Ave
Concord West

**Dress Code:** Indian.

**Dress Colours:** Rainbow

**Entry Fee:** $20 per adult, $10 per child under 12 yrs, $50 per family (2 adult + 2 children)
Entry fee includes entrée, lunch and dessert.

**The event expenses are sponsored by Sydney Telugu Association and all collections raised on the day will be donated to NSW Cancer Council.**

### Contact Details:

**Smt Shoba Vennelakanti**
Vanitha Mandali Co-ordinator
Phone: 0409 420 097

**Smt Sasi Kala Raghavulu**
Phone: 0413 328 763

**Smt Neeraja Namburi**
Phone: 0406 284 318

**Smt Sangita Sagi**
Phone: 0421 640 719

**Smt Lakshmi Theertham**
Phone: 0402 345 007



# సంగీతం – శ్రీ త్యాగరాజ స్వామి వారి ఆరాధన

*రచన : **డాక్టర్ గిరిధర్ తిరుమలై***

ప్రతి ఏడాది లాగే, 2017 లో కూడా మార్చ్ నెల 4, 5 తారీకులలో శ్రీ త్యాగరాజ స్వామి వారి ఆరాధనోత్సవాలను సంగీత రసికులు వైభవోపేతంగా జరుపుకున్నారు. 2017 లో అది 17వ ఆరాధన సంబరాలు. 2000వ సంవత్సరంలో మొట్టమొదటి ఆరాధన సిడ్నీ మహానగరం లో మొదలైంది. త్యాగరాజ ఆరాధనలు ప్రపంచంలో నలు మూలల జరుపుకొంటారనడము మనలో కొందరికి తెలిసి కావుండడమే కాకుండా, అందులో మీలో ఎందరో పాల్గొని కూడా వుండి వుంటారు.

మార్చ్ 4 వతేదీన మన సిడ్నీ మహానగరం లో త్యాగరాజ ఆరాధనలు 2 రోజుల మహా సందడితో సంగీత రసికులు జరుపుకుంటున్నారు. ఈ ఆరాధనలో, ఇంచుమించుగా 50 మంది పెద్దలు మరియు 80 పిల్లలు వరకు పాల్గొని ఎన్నెన్నో కీర్తనలను పాడుతారు. ఆ 2 రోజులలో, మొదటి రోజు దాదాపు మధ్యాన్నం 2 గంటలకు ఆరాధన కార్యక్రమం మొదలవుతుంది.

ఒక పది మంది కార్యకర్తలు మన భారతీయ సాంప్రదాయ పద్ధతి ప్రకారం దుస్తులు ధరించి Dunda Community Hall లో ఏంతో భక్తి శ్రద్ధల తోటి వారి వారి పనులు హాల్ డెకరేషన్, స్టేజి డెకరేషన్ మొదలైనవి జాగ్రత్తగా చేసి, సౌండ్ సిస్టం అంతా సిద్ధం చేసి 2:15 గంటల కల్లా కార్యక్రమం మొదలుపెట్టారు.


Swagath
Biryani House

46 Station Street
Wentworthville NSW 2145
Australia
Phone: (02) 8810 6690



ప్రతి ఏడాది లాగానే, 2017 ఆరాధన కార్యక్రమాలు, రెండవ రోజైన 5 వ తారీకు శ్రీ రాములవారి పూజ తో మొదలైయింది. పూజ తరువాత సంగీత గాయని, గాయకులూ, వాద్యకారులు ( ఫ్లూట్, వయొలిన్ మరియు మృదంగం) అందరు కలిసి వినాయకుని మీద 'శ్రీ గణపతిని' కీర్తన ఆలపించారు. అటు తరువాత 'గురు వందనముగా' గౌరీ మనోహరి రాగం లో 'గురు లేక ఎటువంటి' కీర్తనను ఆలపించారు. ఈ రెండు కీర్తనల తరువాత - తిరువయ్యారు సాంప్రదాయ పద్ధతిని అనుసరిస్తూ - ఫ్లూట్ ద్వారా మాత్రమే - భైరవి రాగంలో 'చేతులారా శృంగారము' కీర్తనను ఆలపించారు. ఈ కీర్తన లో శ్రీ త్యాగరాజ స్వామి వారు శ్రీ రామచంద్ర మూర్తి కి మానసికాలంకారం మరియు మానసిక ఆరాధనా చేసేట్టు తెలుస్తుంది. ఈ మూడు కీర్తనల ప్రాముఖ్యత గురించి మనం ఇక్కడ ఒక్క సారి పరిశీలిద్దాం. మొట్ట మొదట వినాయక ప్రార్థన ( 'శ్రీ గణపతిని' కీర్తన ద్వారా), తరువాత గురు వందనం ( 'గురు లేక ఎటువంటి' కీర్తన ద్వారా ), అటు తరువాత శ్రీ రామచంద్రులకు మానసిక అలంకారం మరియు మానసిక ఆరాధన. ఇవన్నీ అయిన తరువాత, నలభై మంది వరకు గాయక, గాయకీ మణులు వాద్యకారులతో పాటుగా, ఘనంగా 'ఘన రాగ పంచరత్న ' కృతులను పాడారు. వారితో సభకు విచ్చేసిన ఎందరో ఆహూతులు కూడా తమ గొంతు కలిపి, ఆ కృతులను పాడారు.

2017 లో శ్రీ త్యాగరాజ స్వామి వారి యొక్క 250వ జన్మదినోత్సవాలు ఎందరెందరో జరుపుకుంటున్నారు. ప్రతి ఏడాది లాగానే, 2017 లో జరిగిన ఆరాధన ఉత్సవాలలో మనసా శ్రీ రాముని, దాశరథీ వంటి కొన్ని ప్రాచుర్యంలో లేని కీర్తనలను, మార రంజని, కోకిలప్రియ వంటి అరుదైన రాగాలలో మన సిడ్నీ నగర సంగీత విద్యార్థులు, విద్యార్థినీ మణులు ఏంతో చక్కగా పాడారు.

ఈ రోజుకు మనకు శ్రీ త్యాగరాజ స్వామి వారి కృతులలో వారు స్వర పరచినవి కేవలం 800 కీర్తనలు మాత్రమే అందుబాటులో వున్నాయి. ఐతే అందులో కూడా ఇంచుమించు 200 కృతులు మాత్రమే మనకు ఈ కచేరీల ద్వారా వినడానికి అందుబాటులో వున్నాయి. ఆ మహా వాగేయకారునిచే కూర్చబడిన ఎన్నెన్నో గొప్ప compositions మనకు అసలు అందుబాటులో లేనే లేవు.

ప్రతి ఏడాది మన సిడ్నీ నగరంలో జరిగే దాసులవారి ఆరాధన మహోత్సవాలకు ఒక ప్రత్యేకమైన theme అంటూ ఉంటుంది. ఆ specific theme , ప్రతి ఏడాది వేర్వేరుగా ఉండడానికి మన పురజనుల సలహాలే ముఖ్య కారణం. పోతే, అసలు challenge ఏమిటంటే, ఆ theme కు తగ్గట్టు శ్రీ దాసుల వారి రచనలను పురందర దాసుల committee, వివిధ పుస్తకాల ద్వారా, సంగీత విద్వాంసుల ద్వారా, ఒక్కొక్క సారి Internet నుండి సేకరించి, సంబంధిత దేవరనామాలను పాడు వారికి అందించి ఆరాధన లో పాడేందుకు ఏర్పాట్లు చేయడము వగైరాలు ప్రతి ఏడాది జరుగుతూనే ఉంటుంది .

Belhaven Manor
a function lounge
82 Station Street,
Wentworthville-2145
Ph : 02 9631 9000
M : 0415 129 999, 0403 437 683
e-mail : YourBelhaven@gmail.com
web : www.belhavenmanor.com.au

ఈ ఆరాధన కార్యక్రమాలకు అందరూ ఆహ్వానితులే.

మొదటి రోజు ( 4/3/17) ఆరాధన కార్యక్రమాల తరువాత South Indian type ప్రసాదాన్నీ కార్యక్రమానికి యేతెంచిన వారందరికీ serve చేయడం జరిగింది . అటు తరువాత జనాల బాతాఖానీ లతోటి మొదటి రోజు ఆరాధన కార్యక్రమము ముగిసింది.

రెండవ రోజు (5/3/17) ఆరాధన కార్యక్రమాలు day long అవటం వలన, అందాజుగా 12:30pm ప్రాంతం లో అందరికి భోజనాదుల సదుపాయం చేయటం తోటి, భోజనాదుల తరువాత ఆరోజు అందాజు 6 pm దాకా ఎందరో పిల్లలు పెద్దలు మధురంగా పాడి, తమ తమ నివాళిని స్వామి వారికి అందించారు.

ఇలా 2017 ఆరాధన కార్యక్రమాలు ముగిసాయి. మరి అందరూ 2018 కలుసుకుందాం - ఇదే ఆరాధన కార్యక్రమాలలో.

ఇప్పటికి సెలవు.


తెలుగు వాణి వ్యాపార ప్రకటనలకి కాని, ప్రోగ్రాం గురించి మీ అభిప్రాయాన్ని కాని, తెలుగు వాణి లో పాల్గొనడానికి కాని తెలుగు వాణి కన్వీనర్ సారధి మోటమర్రి గారిని 0430 022 130 మీద గాని లేదా email vani@sydneytelugu.org ద్వారా గాని సంప్రదించండి. మీరు తెలుగు వాణిని రేడియో 98.5FM ద్వారా ప్రతి శనివారము 8:30AM నుంచి 10:30AM(AEST) వరకు వినవచ్చును. అలాగే ప్రపంచంలో ఉన్న సిడ్నీ తెలుగు వాణి శ్రోతలు ఆ సమయంలో http://www.2000fm.com/ ద్వారా వినవచ్చును.

# రెక్కల గుర్రాలు

*రచన : శ్రీమతి పుణ్యవతి పాటూరి*

ఆస్ట్రేలియా గడ్డ మీద అడుగు పెట్టాలని పుట్టిన చోట అందుకోలేని ఎత్తులు డాలర్ మెట్ల మీద త్వరగా, త్వర త్వరగా అందుకోవాలని కలలు కంటున్నా కుర్ర కారు అందరిని తన రెక్కల మీద బిజినెస్ క్లాస్, ఎకానమీ క్లాస్ అన్న తేడా తప్ప మరే తేడా లేకుండా జాగ్రత్తగా తీసుకొచ్చి సిడ్నీ కింగ్స్ ఫోర్డ్ ఎయిర్‌పోర్ట్ లో బరువుగా దింపి , "దిగారు గా వెళ్ళి రండి , మీ ప్రయాణానికే గాని, బ్రతుకు ప్రణాళికల కి నా భరోసా లేదు అని చెప్పి చెప్పకుండానే వెనక్కు తిరిగింది క్వంటాస్ ఫ్లైట్ . దాని మీద వున్న కంగారు పరిగెత్తి పాలు తాగండి అని చెప్తోందా అనిపించింది కానీ పిచ్చి మొహం దానికి పరిగెత్తడం తప్పితే తెలుగు సామెతలు ఏమి తెలుసు..

౩౦ కేజీల లగేజీ ని ట్రాలీ మీద ౩౦ లక్షల అప్పు బరువుని గుండెల మీద మోసుకుంటూ బయటకి వచ్చాడు అవినాష్. ఇంజనీరింగ్ పూర్తి అయ్యిన దగ్గర నుంచి హార్బర్ బ్రిడ్జి మీద హార్లే డేవిడ్ సన్ బైక్ మీద తాను, వెనుక గట్టిగా పట్టుకుని కూర్చొన్న తెల్ల పిల్ల రివ్వున వెళ్ళిపోతున్నట్టు రెగ్యులర్ కల , ఆ కల ఒక్క రోజు రాకపోతే తాను పని చేస్తున్న కాల్ సెంటర్ వాళ్ళు నాలుగు నెల్ల జీతం ఇయ్యనంత బాధపడేవాడు , ఎలాగోలా కష్టపడి powernap తీసి అందులో తన కలని చూసి అప్పుడు dream satisfaction తో ఇంటికి వెళ్ళేవాడు. అలాంటి అవినాష్ ఈవేళ నిజగానే సిడ్నీ వచ్చేసాడు, హార్బర్ బ్రిడ్జి కి దగ్గరగా వచ్చేసాడు , గుండెల నిండా గాలి పీల్చుకుని అనుకున్నాడు ఇంకా నా దగ్గరకి రావలసినవి రెండే రెండు ఒకటి బైక్, రెండు తెల్ల పిల్ల రెండిట్లో ఏది ముందు ట్రై చెయ్యాలి తేల్చుకోలేకుండా వున్నాడు. "హాలో మామ ఇలా దిగావో లేదో అలా సీరియస్ గ వెతుకుతున్నావ్ సూపర్ షార్ట్ skirts నేనా " అంటూ టీజింగ్ చేస్తూ వచ్చాడు ప్రభాకర్ . "అవున్రా నువ్వు వేసుకుని వస్తావని ఎదురుచూస్తున్నా" నేనేం తక్కువ కాదు హ్యూమర్ లో అన్నట్టుగా చురక వేసాడు అవినాష్. " ఓర్నీ మామ జెట్ లాగ్ వల్ల అనుకుంటా జోక్ లు మంచి షార్ప్ గ వస్తున్నాయి నాకు బాగా గాయాలయ్యే లోపే ఇంటికి వెళ్దాం పద" అన్నాడు ప్రభాకర్. "వచ్చి సంవత్సరమే కదరా ప్రభ అయ్యింది అప్పుడే ఇల్లు కొన్నావా" ఆశ్చర్యం , అపనమ్మకం కలిసిన ప్రశ్న అడిగాడు అవినాష్.

"అందులో అంత నమ్మ లేనిది ఏముందిరా Woolworth's కి వెళ్ళి బంగారు గుడ్లు పెట్టె టర్కీ ని కొన్నా. ఆ గుడ్లు అమ్మేసి ఇల్లు కొన్నా. రేపు నిన్ను కూడా తీసుకువెళ్తాలే అక్కడికి. " అవినాష్ అమాయకత్వాన్ని అడ్వాంటేజ్ తీసుకున్నాడు ప్రభ.






"ఇప్పుడే వెళ్దాం పద , నాకు వెయిట్ చెయ్యడం అంటే ఇష్టం ఉండదు అయినా టర్కీ అంటే ఏంట్రా ఇప్పుడే వెళ్దాం పద " anxiety ని ఆశని కలిపేసిన అవినాష్ ప్రశ్న . ఈ ప్రశ్న కి ప్రభ కి నవ్వు జాలి ఒకేసారి వచ్చాయి. " ఏది చెప్తే అది నమ్మేసే నీ లాంటి వాడిని టర్కీ అంటార్రా తింగరోడ. ఒరేయ్ పిచ్చి పుల్లయ్యలాగా విమానం లో వేగంగా వచ్చావని కోట్లు సంపాదించాలనే నీ కలల దగ్గరకు కూడా అంత వేగంగా వెళ్దామనుకోకు. సిడ్నీ లో స్పీడ్ లిమిట్స్ ఉన్నాయి. బోలెడు స్పీడ్ కెమెరా లు ఉన్నాయి. దొరికాయంటే జేబులు ఉన్న పాంట్స్ ని నువ్వు వాష్ చెయ్యక్కరలా వచ్చే ఫైన్ లే చేసేస్తాయి. ఈ స్పీడ్ సూత్రం ట్రాఫిక్ కే కాదు జీవితానికి కూడా. కాబట్టి కొంచెం హోల్డ్ యువర్ హార్సెస్ బాలకా, ముందు ఇంటికి వెళ్లి ఏమన్నా తిందువు గాని లేకపోతె ఫ్లైట్ లో తిన్న గడ్డికి తల తిరిగి , కడుపు రగిలి ఇలాంటి అడ్డదిడ్డమైన ఆలోచనలు వస్తాయి " అంటూ మెత్తగా గడ్డి పెట్టాడు ప్రభ .

ఇంకా ఎక్కువ మాట్లాడితే మోపులు..... మోపులు గడ్డి తినాల్సి వస్తుందని ప్రభ గురించి బాగా తెలిసిన అవినాష్ నోటికి తాళం వేసేసుకున్నాడు .అవినాష్ కి ఎప్పుడు ఆశ్చర్యంగానే ఉంటుంది, తనకి ప్రభ కి స్నేహం ఎలా కలిసింది అని. ఎందుకంటే ఇద్దరివీ పూర్తిగా భిన్న ధృవాలు, ప్రభ బాగా ఆలోచించి ఒక్క మాట మాట్లాడతాడు. తాను పది మాటలు మాట్లాడక గాని ఆలోచించడు. వయసులో తనకంటే ప్రభ రెండేళ్లే పెద్ద అయినా ఆలోచనల్లో మాత్రం పదేళ్లు పెద్ద అనిపిస్తాడు. అన్న అని పిలవకపోయినా అన్నే , మనసే కాదు మాట కూడా వెన్నె, అనుకుంటూ చాలా జాగ్రత్తగా డ్రైవ్ చేస్తున్న ప్రభ వైపు ప్రేమగా చూస్తుండగానే కళ్ళు మూతలు పడిపోయాయి అవినాష్ కి.

"అవి... లే....... లేవరా నాయనా" ప్రభ సుప్రభాతానికి మెలకువ వచ్చింది. చుట్టూ చూసాడు. నిటారుగా నుంచున్న రైలు పెట్టెల్లాంటి అపార్ట్మెంట్స్ కనిపించాయి. ఇల్లొచ్చాక లేపొచ్చు కదరా ఏమి కంగారు వచ్చింది నీకు? " అలసిపోయిన అవినాష్ ఆవేదన , సూటుకేసులు బయటికి తెస్తున్న ప్రభ అరిచాడు " నీ ఎక్సపెక్టషన్ తగలెయ్య. ఈ యూనిట్స్ నీకు పూరి గుడిసెల్లా కనపడుతున్నాయిరా సన్నాసి దిగు , ఇదే నీ, నా నివాసం.

"ఇల్లన్నావ్ "నిజాన్ని నమ్మలేని, అనుమానం తీరని అవినాష్ ప్రశ్న.

"మనం ఇష్టంగా ఎక్కడ ఉంటే అది ఇల్లే కదరా పైగా కష్టపడి అద్దె కూడా కడుతున్నాం “ ప్రపంచంలో ఉన్న పాసిటివిటీ అంతా ఒక్క ముక్క లో నింపేసిన ప్రభ సమాధానం.

“ ఏమిటో రా ప్రభ, నువ్వు నీ కామెడీ ఆరవ సినిమా లాగ అర్థం అయ్యి చావట్లేదు “ అయిష్టాన్ని అర్జెంటుగా ప్రకటించేశాడు అవినాష్. “ ఏడిశావులే లోపలి రావోయి పెద్ద రాజ ప్రాసాదాల్లో నుంచి వచ్చావ్ మరి. రాజు గారివి , రియాలిటీ లో బ్రతకారా, కలలు రాత్రి పూట వస్తే పర్వాలేదు. కలల్లోనే బ్రతకాలి అంటే బ్రతుకే లేదురా బాబు “ అని బుద్దులు చెప్తూనే వేడి వేడి ఇడ్లీ పెట్టేసాడు ప్రభ .



ఇడ్లి ఇంత బాగా చెయ్యడం ఎప్పుడు నేర్చుకున్నావురా , కొంపతీసి ఏదన్న హోటల్ లో పని చేస్తున్నావా ఏమిటి ఇడ్లి ని ఎంజాయ్ చేస్తూ అన్నాడు అవినాష్.

కొంప తియ్యడం కాదురా కొంపకి అద్దె కట్టాలి కదా అందుకే ఇండియన్ రెస్టారెంట్ లో పార్ట్ టైం జాబ్ చేస్తున్నానురా . ఆస్ట్రేలియా వచ్చాక ఇడ్లి చెయ్యడం, డెడ్లీ మనుషుల్ని హేండిల్ చెయ్యడం వాటంతట అవే వచ్చేస్తాయి నాయన అని చెప్తున్న ప్రభ అవినాష్ కళ్ళకి గీత బోధిస్తున్న శ్రీకృష్ణుడిలా కనిపించాడు.

నాకు యూని కి టైం అవుతోంది కానీ నువ్వు స్నానం చేసి హాయిగా పడుకో. నీకు యూని రేపటి నుండి మొదలవుతుంది కదా, అంటే పోరాటం మొదలు అయ్యాక పరిగెట్టడాలు పడిపోడాలే కానీ హాయిగా పడుకోడాలు వుండవు , నాకు హాఫ్ డే నే లే కాని ఇవాళ లంచ్ టైం కి వచ్చేస్తా . నో పడుకో నో స్వీట్ డ్రీమ్స్ ఓన్లీ రైట్ డ్రీమ్స్ బాయ్ అని ప్రభ వెళ్ళిపోయాడు. స్నానం చేసి పడుకున్నాక రెగ్యులర్ హార్లే డేవిడ్సన్ బైక్ రానే వచ్చింది అవినాష్ కి.

❖ ❖ ❖

అవినాష్ కి యూనివర్సిటీ మొదలయ్యింది అసైన్మెంట్లు కుర్చోనివ్వట్లేదు, ఎడ్యుకేషన్ లోన్ ఇన్స్టాల్మెంట్ కట్టాలని బ్యాంకు నోటీసు లు పడుకోనివ్వట్లేదు, సిడ్నీ వస్తే స్వర్గం లో ఉన్నట్టు ఉంటుంది అనుకున్నాడు. నిజమే - ఏసీ ట్రైన్లు, బస్సులు, డాలర్ కి బర్గర్ , పని అంటూ చేస్తే టంచనుగా బ్యాంకు లో పే. స్వర్గం క్రైటీరియా సిడ్నీ బాగా మ్యాచ్ చేసింది కానీ ఇన్ని చూసి సంతోషంగ ఉండాల్సిన మనసు మాత్రం ఇంకా పరుగు ఆపట్లేదు . బ్రేక్ తీసుకుని సంతోష పడట్లేదు బ్యాంకు అప్పు ఎప్పుడు తీరుస్తావ్ ? బైక్ ఎప్పుడు కొంటావ్ ? బ్రాండెడ్ వాచ్ ఎప్పుడు పెడతావ్ అని నిలదీస్తోంది? అవినాష్ కి కలలు కనడం లో వున్నా ఎక్స్పీరియన్స్ నిజాన్ని అనుభవించడంలో ఇంకా రాలేదు. అందుకే మనసుకి ,' ఆగు వచ్చి ఆర్నెల్లే కదా అయ్యింది, జాబ్ పార్టుటైమ్ దే కదా చేస్తున్నాను , చదువు పూర్తి చెయ్యాలి కదా' అని సమాధానం చెప్పుకోలేకపోతున్నాడు . తన మనసుతో తానే చేస్తున్న ఫైట్ గురించి ప్రభ కి చెప్దామా అనుకున్నాడు. కానీ నవ్వడమో, పగలబడి నవ్వడమో ఈ రెంటిలో ఒకటి ఖచితముగా చేస్తాడు అని తెలుసు కనక ఆ ఇన్సల్ట్ కంటే ఈ ఫైట్ బెటర్ అనుకుని ఊరుకున్నాడు .

❖ ❖ ❖

యూనివర్సిటీ లో అవినాష్ కి సుకుమార్ తో పరిచయం అయ్యింది. అసైన్మెంట్లు చెయ్యడం లో చాలా సాయం చేస్తున్నాడు. అంతే కాదు సుకుమార్ ది కూడా తన ఊరి దగ్గర ఊరే . సముద్రాలూ దాటి వచ్చాక





మన ఊరి వాళ్ళు మన వాళ్ళు అయిపోతారు. సుకుమార్ వీకెండ్ కలుద్దాం రా అంటే వెళ్ళాడు అవినాష్ కొత్త ప్రపంచాన్ని చూసి వచ్చాడు , సుకుమార్ పగలే చుక్కలు చూపించాడు, అదే స్టార్ సిటీ చూపించాడు. పోకర్ మెషిన్ కాన్సెప్ట్ భలే నచ్చేసింది అవినాష్ కి. ఆ రోజు పోకర్ మెషిన్ కి అవినాష్ బాగా నచ్చాడు 20 డాలర్లు పెడితే 120 తిరిగి ఇచ్చింది . తన మనసు కోరుకుంటున్న స్పీడ్ అక్కడ కనిపించింది అవినాష్ కి. అంతే పడిపోయాడు, పోకర్ మెషిన్ తో పీకల్లోతు ప్రేమలో పడిపోయాడు .

ప్రభ ఎంత మోసం చేసాడు నన్ను , ఇక్కడికి ఎప్పుడూ తీసుకు రాలేదు. తీసుకు వచ్చి ఉంటే ఈ ఆర్నెల్ల టైం వేస్ట్ అయ్యేది కాదు , బాగా సంపాయించే పని. ఛా వీడికి వయసుని మించిన చాదస్తం వచ్చేసింది, వాడిని ఇవాళ ఉతికి ఆరెయ్యాలి అనుకున్నాడు అవినాష్.

ఇంటికి తిరిగి వచ్చే సరికి వంట చెయ్యడానికి ఉల్లిపాయలు కట్ చేస్తూ పాత సినిమా పాటలు వింటూ కనిపించాడు ప్రభ. “ ఒరేయ్ ప్రభ నీకు నా మీద అస్సలు అభిమానం లేదు. ఉంటే స్టార్ సిటీ కి ఎందుకు తీసుకువెళ్ళలేదు? అంత అవకాశాన్ని నాకు ఎందుకు పరిచయం చెయ్యలేదు? " ఊపిరి పీల్చకుండా ప్రశ్నల వర్షం కురిపించాడు అవినాష్ .

ఊహించని ఈ ప్రశ్నకి తలెత్తి చూసిన ప్రభ కి విషయం అర్థం అయిపోయింది. "నీ మొహం అంత వెలిగిపోతుంది ఆ చుక్కల కాంతి కేనా ? జాగ్రత్త మిత్రమా! మనం మనుషులం. నేల మీదే ఉండాలి. చుక్కలని చూసి ఆనందించాలి గాని, పట్టేసుకోవాలి అని అనుకున్నావే అనుకో ... ఎనీవే నాశనం అయి అవినాష్ అనే పేరుకి కొత్త డెఫినిషన్ కూడా తీసుకువస్తావ్. తమరి గురించి నాకంటే బాగా ఎవరికి తెలుసు? అందుకే నీకు అవసరమైనవి పరిచయం చేశా. స్టార్ సిటీ కట్టిన వాడు తప్పితే అక్కడికి వెళ్లిన వాడెవ్వడు బాగు పడలేదు. చదువు, కష్టపడు, పైకొస్తావ్. స్టార్ సిటీ కి వెళ్లి పైకొద్దాం అనుకుంటే ఒకటే దారి... పైకిపోవడమే. కోరికలు ఉండాలి, అవి మనలని గుర్రాలు అయ్యి మంచి లక్ష్యం వైపు పరిగెత్తించాలి. కాని, పోకర్ మెషిన్ రెక్కల గుర్రాలు రైడ్ చేశావంటే బావుండడం సంగతి పక్కనపెట్టు. అసలు బ్రతికి ఉంటావని గారంటీ లేదు” అన్నాడు.

**(సశేషం . . . )**

⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘

www.indausimmigration.com
INDAUS IMMIGRATION
Immigration Professionals....Since 2003




Oliver Hume is one of Australia's most reputable residential property funds and real estate services groups. For over 60 years, we have helped countless owner-occupiers and investors achieve their property and investment goals. Our rigorous property research process takes the guesswork out of buying property. By analysing the history, demographics and emerging trends in the market, we provide you with the knowledge and insight to make the best property investment decisions.

LAND FROM $135,000* AT EYNESBURY!

EXCLUSIVE to Sydney Telugu Members $5,000 off the sale price!

Hurry this offer won't last long,

call Nick today to find out more at 03 9684 8175

email eynesbury@oliverhume.com.au

web www.eynesbury.com.au

TELUGU ASSOCIATION INC SYDNEY

# తెలుగు అసోసియేషన్, సిడ్నీ

## తెలుగు బడి

తెలుఁగ దేల యన్న దేశంబు దెలుఁగేను
తెలుఁగు వల్లభుండఁ దెలుఁగొకండ
యెల్ల నృపులు గొలువ నెరుఁగవే బాసాడి
దేశభాషలందుఁ దెలుఁగు లెస్స

\- శ్రీ కృష్ణదేవరాయ

**మీ పిల్లలకు తెలుగు నేర్పించాలనుకుంటున్నారా...**

**మీకు ఇదే సువర్ణావకాశము ....**

సిడ్నీ తెలుగు అసోసియేషన్ వారిచే నిర్వహించబడుతున్న తెలుగు బడులు ఇప్పుడు మీ అందరి సౌకర్యార్థం నాలుగు సబర్బ్స్ లో నిర్వహించబడుతున్నాయి. ఈ తెలుగు బడులలో మీ పిల్లలకు తెలుగు వ్రాయడం, చదవడం ఆసక్తిదాయకంగా నేర్పుతారు. NSW Federation of Community Language Schools వారి సూచనల అనుసారం, ఇక్కడ పిల్లలకు సులభ రీతిలో తెలుగు నేర్పడానికి వీలుగా ప్రత్యేక పాఠ్యపుస్తకములు రూపొందించి ప్రచురణ చేసారు. ఇవి పిల్లలకు క్లాసు వర్క్ మరియు హోం వర్క్ చేయడంలో ఎంతో సహకరిస్తాయి.

మరిన్ని వివరాల కొరకు ఈమెయిలు ద్వారా teluguschool@sydneytelugu.org లేదా ec@sydneytelugu.org ను సంప్రదించండి.

| | |
|---|---|
| **Darcy Road Public School**<br>98A Darcy Rd, Wentworthville NSW 2145<br>**Teacher: Sri Srinivasa Rao Kandru**<br>✉ drteluguschool@sydneytelugu.org<br>☎ **04 70 528 222** | **Eastwood Public School**<br>Rowe St, Eastwood NSW 2122<br>**Teacher: Smt. Ramani Pillalamarri**<br>✉ ewteluguschool@sydneytelugu.org<br>☎ **04 52 319 548** |
| **Holsworthy Public School**<br>36 Infantry Parade, Holsworthy NSW 2173<br>**Teacher: Smt. Kavitha Nampalli**<br>✉ hwteluguschool@sydneytelugu.org<br>☎ **04 00 848 360** | **Strathfield South Public School**<br>457 Liverpool Road, Strathfield NSW 2135<br>**Teacher: Smt. Deepti Tadimati**<br>✉ ssteluguschool@sydneytelugu.org<br>☎ **04 10 262 212** |

**కృషితో నాస్తి**

**దుర్భిక్షం!**



**మన మాతృభాష మన**

**పిల్లలకు నేర్పడానికి**

**మన వంతు కృషి**

**మనం చేద్దాం!!!**

శ్రీ మల్లిక్ రాచకొండ, కోఆర్డినేటర్ తెలుగు స్కూల్స్

# <u>సంస్కృతం నేర్చుకుందాం</u>

## ॥ మంత్ర పుష్పం ॥

***సేకరణ : నాగజ్యోతి లొల్ల***

This chant is a Vedic extract; a great ancient mantra from Taithreeya Aranyakam of Yajur Veda and is normally sung and recited in a chorus after performing any Pooja (worship) or Yagna. This Sanskrit mantra is impregnated with the sum total of Gayatri Hrdayam and Gayatri upanishat. The sounds of this powerful mantra connect you to your inner being. It is said that the seven main energy centres, Muladhara chakra (also known as root chakra) at the tip of the Sacral region at the back, the Svadhistana located, opposite to spleen along the Spinal cord and the third Manipura Chakra at the navel region and the 4th Anahata at the heart Centre and the 5th Visuddha at the throat region and the 6th Ajna Chakra also known as the third eye) between the eyebrows, the 7th Sahasrara at the head centre got their sacred vibrations from the seven planets and there is turn from the Saptarsimandala.
These mystic sounds of the mantra when properly meditated unlock the Seven Cosmic Centres(Nodes) and establish a direct connection with lord Narayana.
**Source: The internet**

**Mantra Pushpam lyrics and Meaning:**

వాయుర్వా అపామాయత'నమ్ | ఆయత'నవాన్ భవతి | యో వాయోరాయత'నం వేద' | ఆయత'నవాన్ భవతి | ఆపో వై
వాయోరాయత'నమ్ | ఆయత'నవాన్ భవతి | య ఏవం వేద' | యో'ఽపామాయత'నం వేద' | ఆయత'నవాన్ భవతి |

Air is the source of water,
He who knows this,
Becomes established in himself,
Water is the source of air,
He who knows this,
Becomes established in himself.
He who knows the source of water,
Becomes established in himself

అసౌ వై తప'న్నపామాయత'నమ్ ఆయత'నవాన్ భవతి | యో'ఽముష్యతప'త ఆయత'నం వేద' | ఆయత'నవాన్ భవతి | ఆపో' వా
అముష్యతప'త ఆయత'నమ్ |ఆయత'నవాన్ భవతి | య ఏవం వేద' | యో'ఽపామాయత'నం వేద' | ఆయత'నవాన్ భవతి |

Scorching sun is the source of water,
He who knows this,
Becomes established in himself,
Water is the source of scorching sun,
He who knows this,
Becomes established in himself.
He who knows the source of water,
Becomes established in himself

To be Continued in next issue ...



# తెలుగు అసోసియేషన్, సిడ్నీ

## జూన్ 2017

| | | |
|---|---|---|
| Computed according to Druk Siddhantham with Chitra Paksha Ayanamsa. Tidhi and Nakshtra are finishing times and Varjyam is start and finish times in Australian Eastern Daylight Saving Time (AEDT) | **June 2017**<br><br>Sri Hevalambhi Jyestha<br>Su Saptmami to Ashadha Su Saptmami | Su – Suddha Ba – Bahula/Krishna Va – Varjyam P – Purva U – Uttara R – Raahu Kaalam Full – Thidhi or Nakshtra spread over midnight to midnight (24 hrs) & are applicable in NSW ACT VIC |

**Panchanga Kartas: Neti Sivaramakrishna Sastry (Sydney) & Karra Bhaskara Sarma (Melbourne)**

| | | | | | |
|---|---|---|---|---|---|
| **SUN**<br>R - 16:30 to 18:30 | **Festivals**<br><br>25 –Puri Ratha Yatra | **4**<br>Su Dasami 12:31<br>Hasta 19:52<br>Va 3: 0 to 4:44 | **11**<br>Ba Padyami 1:28<br>Moola 12:33 Va<br>10:45 to 12:33 Va<br>23:16 to 1: 4 | **18**<br>Ba Astami 9: 9<br>U.Bhadra 23: 2 Va<br>8:47 to 10:22 | **25**<br>**Ashadham**<br>Su Padyami 8:47<br>Arudra 6:29<br>Va 17:12 to 18:38 |
| **MON**<br>R - 7:30 to 9:30 | Sydney<br>Sun Rise Set<br>1 6:52 16:53<br>8 6:56 16:52<br>15 6:59 16:52<br>22 7:01 16:53<br>29 7:01 16:55 | **5**<br>Su Ekadasi 14: 8<br>Chitra 22:20<br>Va 4:41 to 6:27 | **12**<br>Ba Vidiya 3:44<br>P.Ashadha 15:22<br>Varjyam Nil | **19**<br>Ba Navami 7:43<br>Revathi 21:55<br>Va 10:29 to 12: 0 | **26**<br>Su Vidiya 5:33<br>Punarvasu 3:55<br>Va 11:16 to 12:44 |
| **TUE**<br>R - 15:00 to 16:30 | Melbourne<br>Sun Rise Set<br>1 7:27 17:08<br>8 7:31 17:06<br>15 7:34 17:06<br>22 7:36 17:07<br>29 7:37 17:09 | **6**<br>Su Dwadasi 16:11<br>Swathi Full<br>Va 4:33 to 6:19 | **13**<br>Ba Thadiya 5:43<br>U.Ashadha 17:52<br>Va 0:12 to 1:58<br>Va 22:14 to 23:58 | **20**<br>Ba Dasami 5:37<br>Aswini 20: 8<br>Va 16:26 to 17:55 | **27**<br>Su Thadiya 2:41<br>Pushyami 1:57<br>Va 13:58 to 15:28 |
| **WED**<br>R - 12:00 to 13:30 | | **7**<br>Su Triodasi 18:18<br>Swathi 0:57<br>Va 7:13 to 9: 0 | **14**<br>Ba Chavithi 7:33<br>Sravanam 20: 1<br>Varjyam Nil | **21**<br>Ba Ekadasi 2:48<br>Ba Dwadasi 23:38<br>Bharani 17:55<br>Va 4:51 to 6:18 | **28**<br>Su Chavithi 0:30<br>Su Panchami 22:59<br>Aslesha 0:30<br>Makha 23:45<br>Va 12: 7 to 13:40 |
| **THU**<br>R - 13:30 to 15:00 | **1**<br>Su Sapthami 10:48<br>Makha 15:41<br>Va 3:42 to 5:18<br>Va 23:59 to 1:38 | **8**<br>Su Chaturdasi 20:40<br>Visakha 3:46<br>Va 8:16 to 10: 4 | **15**<br>Ba Panchami 8:52<br>Dhanista 21:49<br>Va 0:19 to 2: 3 | **22**<br>Ba Triodasi 20: 3<br>Kruthika 15:11<br>Va 4:33 to 5:58 | **29**<br>Su Shasti 22:19<br>Pubba 23:56<br>Va 7:49 to 9:25 |
| **FRI**<br>R - 10:30 to 12:00 | **2**<br>Su Astami 10:40<br>Pubba 16:32<br>Varjyam Nil | **●9**<br>Su Poornima 23: 5<br>Anuradha 6:47<br>Va 13: 4 to 14:51 | **16**<br>Ba Shasti 9:41<br>Satabhisham 22:55<br>Va 5:21 to 7: 1 | **23**<br>Ba Chaturdasi 16:17<br>Rohini 12:15<br>Va 5:14 to 6:38<br>Va 17:10 to 18:34 | **30**<br>Su Sapthami 22:25<br>Uttara Full<br>Va 7:23 to 9: 2 |
| **SAT**<br>R - 09:00 to 10:30 | **3**<br>Sat Su Navami 11:19<br>Uttara 17:56<br>Va 0:10 to 1:51 | **10**<br>Ba Padyami Full<br>Jyesta 9:41<br>Varjyam Nil | **17**<br>Ba Sapthami 9:46<br>P.Bhadra 23:17<br>Va 5:25 to 7: 2 | **●24**<br>Ba Amavasya 12:24<br>Mrugasira 9:21<br>Va 16:44 to 18: 9 | |

satyanarayanam devam sukla varnam chaturbhujam |
sankha chakra gada padma vanamala vibhushitam ||


Apex
Dental Centre
Gentle, caring, quality dentistry
FREE Initial Consultation*
✓ General & preventative care
✓ Complete family care
✓ Cosmetic dentistry
✓ Gum disease and bad breath
✓ Crowns & Bridges
✓ Implants
✓ Full and partial dentures
* For non health fund members and no gap for health fund members.
We have Hindi, Telugu, Kannada, Marathi, Gujrati speaking dentists
FOUR CONVENIENT LOCATIONS
BAULKHAM HILLS
Suite 110, 10 Century Cct
Tel: 8850 4525
LIVERPOOL
Suite 4,61 Moore St
Tel: 9602 7815
QUAKERS HILL
206 Farnham Rd
Tel: 9626 5553
WENTWORTHVILLE
31/15-17 Lane St
Tel: 98964949
CALL TODAY FOR AN APPOINTMENT 1300 APEX DENTAL
www.apexdentalcentre.com.au

WESTMEAD
DOCTORS

## GENERAL PRACTICE

Telugu and
Hindi speaking
Female GPs
Male GPs

## ALLIED HEALTH

Psychologist
Physiotherapist
Podiatrist
Dietitian

## SPECIALISTS

Paediatricians
Adult Physician
Geriatrician
Cardiologist

## ONSITE PATHOLOGY



**Shop 6, Coles Complex**
**29-33 Darcy Road**
**WESTMEAD**

PH: 9687 4000
WESTMEADDOCTORS.COM.AU

Open 7 days

BULK BILLING AVAILABLE

